జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 23 | మార్చి | 2025 ◆ పేజీలు : 9



## దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

- కన్వెన్షన్ శాతం పెంచాలి
- : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 22:** నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యా యం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా అన్నారు. ఈ మేరకు శనివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ..... నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం

మిగతా 2 లో...



# అకాల వర్షం.. అపార నష్టం..

5 లో..

- జిల్లాలో అన్నదాతల ఆశల ఆవిరి - ఈ ఏడాది కష్టం నేలపాలు

మామిడి పంట ఈ సంవత్సరమైనా అధిక దిగుబడి వస్తుందని అసలు పెట్టుకోగా వాతావరణ పరిస్థితుల కారణంగా శుక్రవారం రోజున కురిసిన రాళ్ల వర్షానికి నేల రాలిన మామిడి పంట, జగిత్యాల జిల్లాలో 37 వేల ఎకరాలలో రైతులు మామిడి పంటను సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరము ఏమి జరిగిందో తెలియదు కానీ మొదటి నుంచి వాతావరణం అనుకూలించలేదు డిసెంబర్ మాసం చివరి నుండి మామిడి పూత వస్తుంది మొదట ఒక్కొక్క మామిడి చెట్టుకు లక్షలలో పూత వచ్చి కొంత రాలిపోయి రాలిపోకుండా మిగిలిన మామిడి పూత పిందెలు కాసి మామి డికాయగా తయారవుతుంది. వందలలో కాయ చేతికి వస్తుంది ఈ సంవత్సరము పూత వచ్చింది ఆగుతది మామిడి రైతుల ఆశలు శుక్రవారం కురిసిన అకాల వర్షానికి రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి.



## ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానిస్తాం...

- సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి):** ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానించి సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో జర్మనీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఫెడరల్ మినిస్ట్రీ ఏషియా హెడ్ రెబెకా రిడ్డర్ ఆధ్వర్యంలో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ తో అన్ని రంగాల పరిశ్రమలను అనుసంధా నించేందుకు ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. రాష్ట్రంలో సుమారు 55 శాతం నుంచి 60 శాతం మంది ప్రజలు వ్యవసాయం, వ్యవసాయాధారిత

మిగతా 2 లో...

## మెడిసిటీ యాజమాన్యం సేవలు అద్భుతం

- టెస్టులనుండి సర్జరీలదాకా... అంతా ఉచితం
- ఉచిత మెగా వైద్య శిబిరం సేవలు విని యోగించుకోండి
- చామనపల్లిలో 3 రోజుల ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




**కరీంనగర్ రూరల్, మార్చి 22, ప్రజాజ్యోతి:** వైద్యం అత్యంత ఖరీదైన ఈరోజుల్లో ''ఉచిత మెగా వైద్య శిబిరం'' ప్రారంభించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు మొదలు సర్జరీల దాకా అన్నీ ఉచితంగా సేవలందిస్తున్న మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం సేవలు అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలంలోని

మిగతా 2 లో...

## ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టాలి

- నీటి వృథాను అరికట్టాలి
- ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, మార్చి 22, (ప్రజాజ్యోతి):** ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసిపట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరి కట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం "ప్రపంచ నీటి దినోత్సవం" నిర్వహించారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటు న్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార

మిగతా 2 లో...

# దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి



(మొదటి పేజీ తరువాయి...)

జరిగే విధంగా మానవత్వంతో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్ లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ ఎస్ లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్, బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలన్నారు. కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య, హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమీక్ష సమావేశం లో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్ స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్ బీసీ ఇన్ స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్ ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానిస్తాం..

(మొదటి పేజీ తరువాయి...)

పరిశ్రమల పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సాగులో రైతన్నలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు టెక్నాలజీ పరిష్కారం చూపించగలదన్నారు. ఆ దిశగా రైతన్నలకు మేలు జరిగేలా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో మాదిరిగానే మన దగ్గర కూడా మానవ ప్రమేయం లేకుండా "అగ్రి రోబో"లే వ్యవసాయం చేసే రోజులు త్వరలో వస్తాయన్నారు. వీటి తయారీకి ఇప్పటికే పరిశోధనలు మొదలయ్యాయని వివరించారు. సాగు వ్యయం తగ్గేలా, రైతన్నలకు మేలు చేసే కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగంపై జర్మనీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు డా.సెబాస్టిన్ బోస్, మార్టిన్, స్వెన్, డా.రఘు చాలిగంటి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.జానయ్య, రీసెర్చ్ డైరెక్టర్ డా.బలరాం, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా.రాములు, డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డా.బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో అకాల వర్షానికి మొక్కజొన్న, వరి పంటలకు అపార నష్టం

- **నష్టపోయిన పంట పొలాలను సందర్శించిన మాజీ జడ్పీ చైర్పర్సన్**
- **రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**జగిత్యాల అర్బన్,మార్చి 22, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల వరిని సాగు చేస్తుండగా 50వేల ఎకరాల పంటలు చేస్తున్నారు.జగిత్యాల జిల్లాలో పలు మండలాలలో శుక్రవారం రోజున రాత్రి కురిసిన అకాల రాళ్ల వర్షం కారణంగా వరి అలాగే మొక్కజొన్న పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. ప్రాథమిక అంచనాల ప్రకారం వరి పంట 1900 ఎకరాలు అలాగే మొక్కజొన్న 1500 ఎకరాలకు నష్టం వాటిల్లింది అని తెలిసింది. అకాల





వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంటను స్థానిక నాయకులు మరియు

రైతులతో కలిసి పరిశీలించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ .ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతన్నలకు నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని మండలాన్ని కేంద్రంగా కాకుండా గ్రామాన్ని కేంద్రంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పడస వెంకటి అనే రైతుకు చెందిన గేదె పిడుగు పాటుతో మరణించగా రైతును పరామర్శించి ప్రభుత్వం రైతుకు తగిన నష్టపరిహారాన్ని అందించాలని సంబంధిత అధికారులతో మాట్లా డ డం జరి గింది.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మ న్ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ అంజన్న సీనియర్ నాయకులు గంగారెడ్డి సాగి సత్యం రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన నూతనంగా నియామకమైన మున్సిపల్ కమిషనర్ స్పందన



**జగిత్యాల్ టౌన్,మార్చి 22, (ప్రజాజ్యోతి ):** జగిత్యాల పట్టణ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన స్పందన.జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# మెడిసిటీ యాజమాన్యం సేవలు అద్భుతం



(మొదటి పేజీ తరువాయి...)

చామన్ పల్లిలో మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం 3 రోజులపాటు నిర్వహించే ''ఉచిత మెగా వైద్య శిబిరం''ను బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు.నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో రోగులకు అందిస్తున్న సేవలను,మందుల సరఫరా కౌంటర్లను పరిశీలించారు.అనంతరం మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి,నగర మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ ప్రసంగించారు. చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధులుసహా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు జనరల్ సర్జరీలకు సంబంధించిన టెస్టులన్నీ కూడా ఇక్కడ ఉచితంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఉచితంగా ఆయా పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఒకవేళ వ్యాధులేమైనా ఉన్నాయని తేలితే చికిత్స చేయడం తేలిక. ఆపరేషన్ చేయాల్సి వస్తే వాళ్లను బస్సుల్లో మెడిసిటీ ఆసుపత్రికి తీసుకుపోయి ఉచిత భోజన, వసతి కల్పిస్తారు. స్కాన్, ఎక్సేరే, రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారు. అట్లాగే ఉచితంగా ఆపరేషన్ చేస్తారు. ఒకవేళ ఏదైనా ఇంప్లాంట్ అవసరమైతే మాత్రమే ఆసుపత్రి యాజమాన్యం దానికి అవసరమైన ఛార్జీలు వసూలు చేస్తారు. ఇంత మంచి అవకాశం కల్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి, ముఖ్యంగా మెడిసిటి హాస్పిటల్ సిఇఒ శ్రీ ఇనిష్ మర్చంట్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తన పెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్, బిజెపి జిల్లా మండల నాయకులు రమణారెడ్డి , దాడి సుధాకర్,నారాయణ ,సత్యం,దుడం శ్రీనివాస్, కమలాకర్ రెడ్డి ,రమేష్,గోపాల్, శ్రావణ్ రెడ్డి, ప్రవీణు, యుధిష్టర్, శ్రీనివాస్ , మహేష్, వికాస్, శ్రీనివాస్,దేవేందర్, సునీల్, శ్రీనివాస్, రాజిరెడ్డి ,సంజీవ్, మారుతి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, అమరేందర్ రెడ్డి, శ్రీకాంత్,సాయి రెడ్డి, రాజు, మాధవ్ త దిత రులు పాల్గొన్నారు.



# ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరి చేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృశ్య చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.



# హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

- పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి 22: రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. నాగరాజు హెచ్ సి.444 గుండెపోటుతో మరణించగా ఆయన భార్య విజయ కుమారి కి భద్రత ఎక్స్గ్రేషియా 7,84,762/- రూపాయల చెక్ ను శనివారం నాడు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ తన కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ద కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఓ శ్రీనివాస్ , సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ



గోదావరిఖని , మార్చి 22 (ప్రజా జ్యోతి) : అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం కార్పొరేషన్ ఆదేశించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను శనివారం ఆమె పరిశీలించారు.మల్కాపూర్ శివారులోని పశువధ శాల భవన మరమ్మత్తు పనులు వెంటనే త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు.అనంతరం 39 వ డివిజన్ ఖాజిపల్లిలో నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు.తరువాత 29 వ డివిజన్ బాపూజీ నగర్ ప్రదాన రహదారి లో కొనసాగుతున్న నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీటి కొరత రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కమిషనర్ వెంట నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్,డి ఇ ఇ షాభాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం,కుమార స్వామి ఉన్నారు.

# రామగుండంను టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దండి

- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని , మార్చి 22 (ప్రజా జ్యోతి) : రామగుండం నియోజకవర్గంలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రామగుం దం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన వివిధ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రామగుండాలి టూరిజం ప్రాంతం గా ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.రామగుండం నియోజకవర్గం పరిశ్రమలకు,ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అన్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టులో నిరంతరం 5 టీఎంసీల నీరు ఉంటుందని అన్నారు.రాముని గుండాల గుట్ట,త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, గోదావరి నది పరీవాహక ప్రాంతం ఆధ్యాత్మికతకు సూచికగా ఉన్నాయన్నారు.మరోవైపు సింగరేణి సంస్థకు సంబంధించిన 7ఎల్ ఈ పి బొగ్గు గనిని మైనింగ్ టూరిజం గా గతంలో ఏర్పాటు చేసి ప్రస్తు తం మూసివేశారన్నారు.దానిని పునరుద్ధరించాలని కోరారు.ఈ ప్రాంతంలో పారా గ్లైడింగ్,హాట్ బెలూన్స్,మైనింగ్ టూరిజం టెంపుల్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.నది ప్రాంతంలో బోటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

# వ్యవసాయ కూలీల ఆటో బోల్తా

- తీవ్రంగా గాయపడ్డ మహిళా కూలీలు
- ముగ్గురి పరిస్థితి విషమం,13 మందికి తీవ్ర గాయాలు
- ఘటనపై వాకబు చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఉత్తమ చికిత్స అందించాలని ఆదేశాలు



రామగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి): కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదు పుతప్పి బోల్తా పడటంతో వాహనంలో ఉన్న మొత్తం 16 మంది మహిళలలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండగా 13 మందికి గాయాలైన ప్రమాద ఘట న పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మంథని మండలంలోని లోని బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ మహిళా కూలీలు మల్లారంలో మిర్చి ఏరేం దుకు రోజులాగే శనివారం కూడా టాటా ఏస్ వాహనంలో వెళ్తున్న క్రమంలో మంథని- కాటారం ప్రధాన రహదారిపై అడవి నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ ఉడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదం లో గాయపడిన వ్యవసాయ కూలీలను స్థానికుల సహాయంతో పోలీసులు చికిత్స నిమిత్తం మంథని ప్రభుత్వ ఆస్పత్రికి, గోదావరిఖని మెడికల్ కాలేజ్ కి తరలించారు. తీవ్ర గాయాలైన వారిని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. జరిగిన ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు ఫోన్లో వాకబు చేసి, ఉత్తమ చికిత్స అందించాలని వైద్యులకు, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని నాయకులకు సూచించారు.

# నిబద్ధతితో పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగండి

- ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు
- 15 మందికీ కారుణ్య నియామక ఉత్తర్వుల అందజేత



రామగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి): నిబద్ధతితో పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు అన్నారు. రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 15 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శనివారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర.సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య కార్తల సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



కరీంనగర్ రూరల్, మార్చి 22, ప్రజాజ్యోతి: కరీంనగర్ పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న భారత రాష్ట్ర సమితి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్తల సమావేశ ఏర్పాట్లను శనివారం మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో బొమ్మకల్ బైపాస్ రోడ్డులో గల వి.కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ సమావేశానికి పెద్ద ఎత్తులో నాయకులు,కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు,ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# హిందీ పరీక్షకు 99.87% మంది విద్యార్థులు హాజరు

- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ) , మార్చి- 22: జిల్లాలో శనివారం జరిగిన 10వ తరగతి హిందీ పరీక్షకు 99.87% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ 1 పరీక్షా సెంటర్ ను, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. హిందీ పరీక్షకు 7383 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7374 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వెంకట్రావ్ పల్లిలో ముగిసిన ఎన్.సీ.సీ శిబిరం



రామగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి) : గత వారం రోజుల నుండి మండలంలోని వెంకట్రావ్ పల్లి గ్రామంలో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్.సీ.సీ శిబిరం శనివారం ముగిసింది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి ఎంపీడీఓ బల్లి శైలజ రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు గత వారం రోజులుగా గ్రామములో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం, కిచెన్ గార్డెన్, తడి చెత్త, పొడి చెత్తపై ఇంటింటికీ అవగాహన, ప్లాస్టిక్ నిషేధం,మెడికల్ క్యాంపు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి ఎంపిడిఓ శైలజా రాణి, ఎంపీఓ ఉమేష్, ఎంఈఓ కొమురయ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణా బహుమతులు అందజేశారు.

# రైతులు అధైర్య పడొద్దు..ప్రభుత్వం అండగా ఉంటుంది

- అకాల వర్షాలకుపంట నష్టపోయిన రైతులకు నరేందర్ రెడ్డి భరోసా



**కరీంనగర్ రూరల్,మార్చి 22,ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న,మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు..కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబడిందని కొన్నిచోట్ల పంటను రైతులు హార్వెస్టింగ్ చేశారని శుక్రవారం కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు.మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు..కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు రూ.25000 కౌలు చెల్లించడంతోపాటు రూ.40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి కొత్తపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు చిట్కూరి బీరయ్య బేతిసుధాకర్ రెడ్డి వెన్నం రజిత రెడ్డి సంధి తిరుపతిరెడ్డి కాశెట్టి శ్రీనివాస్,జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి మాడుగుల మమత, శ్రీమతి రెడ్డి,చెప్యాల రాజిరెడ్డి, సిరి శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి



**చొప్పదండి, మార్చి 22(ప్రజాజ్యోతి) :** రుక్మాపూర్ గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్నటువంటి మొక్కజొన్న వరి పంటలకు ఎకరాకు 10000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దొంతి సారపు సంపత్ డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ అధికారులతో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి మండలంలో కేవలం రుక్మాపూర్ గ్రామంలోనే కంకి దశలో ఉన్న 60 ఎకరాల మొక్కజొన్న , కోత దశకు వచ్చిన 70 ఎకరాల వరి పొలాలు గాలి దుమారం తో వచ్చిన ఆకాల వర్షంతో పూర్తిగా నేలకొరిగిపోయాయని అన్నారు.పీచు దశలో ఉన్న మొక్కజొన్న , వారం రోజులలో కోయవలసిన వరి పంట నేలకొరిగిపోయి రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని చెప్పారు. మండల రైతులతో పాటు రుక్మాపూర్ రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా పర్యటించి రైతులను కలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనియెడల రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# సమస్త జీవకోటికి నీరు ప్రాణదారం

- డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్. నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ బి. సి. ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు



**సైదాపూర్ మార్చి 22(ప్రజాజ్యోతి):** సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్.–నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ బి.ఈరోజు సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్.–నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ బి. సి. ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. సమస్త జీవకోటికి నీరు ప్రాణాధారం. ఈ నీటిని మానవులు పొదుపుగా వాడుకోవాలని,అవసరమైన మేరకే నీటిని వాడాలని, నీటి కాలుష్యం కాకుండా చూడాలని, నీటి ఉత్పాదకతను పెంచడా నికి అనుకూలమైన నీటిపారుదల పద్ధతులను ఫాటించాలని, నేలలో తేమను పెంచడానికి పశువుల పెంటలు, గొర్రెల మందలు, పచ్చి రొట్ట ఎరువులు, అంతర పంటలు,వేసుకోవాలని తెలపడం జరిగింది. అలాగే నేలను దుక్కి చేయడం తగ్గించాలని, రైతులందరూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, వాడిన ఖాళీపురుగు మందు డబ్బాలను జాగ్రత్తగా నాశనం చేయాలని, రైతులందరూ భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, కందకాలు తవ్వుకోవాలని తెలపడం జరిగింది. పై విషయాలు అన్ని పాటిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తూ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు రమేష్, సాయికిరణ్, సోనీ, మమత మరియు గ్రామ రైతులు ఫాల్గొనడం జరిగింది. సి. ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. సమస్త జీవకోటికి నీరు ప్రాణాధారం. ఈ నీటిని మానవులు పొదుపుగా వాడుకోవాలని,అవసరమైన మేరకే నీటిని వాడాలని, నీటి కాలుష్యం కాకుండా చూడాలని, నీటి ఉత్పాదకతను పెంచడానికి అనుకూలమైన నీటిపారుదల పద్ధతులను ఫాటించాలని, నేలలో తేమను పెంచడానికి పశువుల పెంటలు, గొర్రెల మందలు, పచ్చి రొట్ట ఎరువులు,అంతర పంటలు,వేసుకోవాలని తెలపడం జరిగింది. అలాగే నేలను దుక్కి చేయడం తగ్గించాలని, రైతులందరూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, వాడిన ఖాళీపురుగు మందు డబ్బాలను జాగ్రత్తగా నాశనం చేయాలని, రైతులందరూ భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, కందకాలు తవ్వుకోవాలని తెలపడం జరిగింది. పై విషయాలు అన్ని పాటిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తూ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు రమేష్, సాయికిరణ్, సోనీ, మమత మరియు గ్రామ రైతులు ఫాల్గొనడం జరిగింది.

# గ్రామాల్లో ప్రభుత్వ పథకాల ఫ్లెక్సీ ఏర్పాటు

- రుణమాఫీ, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాల ప్రదర్శన
- జిల్లాలవారీగా ఫ్లెక్సీలకు టెండర్లు
- ఒక్కో గ్రామంలో మూడు చొప్పన ఏర్పాటు
- మాఫీ జరగలేదన్న ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్ గా సర్కారు నిర్ణయం

**రామగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి) :** రైతు రుణమాఫీ, రైతు భరోసా విషయంలో ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్ ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. రుణమాఫీ, రైతు భరోసా లబ్ధిదారుల పేర్లతో జాబితాలు రూపొందించి గ్రామాల్లోని మూడు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఫ్లెక్సీలు ప్రింట్ చేయించేందుకు జిల్లాలవారీగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కో ఫ్లెక్సీని 6x3 సైజ్ లో ప్రింట్ చేయించనున్నారు. జీఎస్టీ తో కలిపి ఒక్కో ఫ్లెక్సీ ధర రూ.350కి మించొద్దని నోటిఫికేషన్ లో షరతు విధించారు.

## 25.35 లక్షల మంది రైతులకు రూ.,20,617 కోట్ల రుణమాఫీ..

అప్పుల బాధల్లో ఉన్న రైతులను రుణ విముక్తులను చేసేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల్లోపు క్రాప్ రుణాలు తీసుకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి నాలుగు విడతల్లో కలిపి 25.35 లక్షల మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసింది. ఈ రైతులందరి వివరాలు ఫ్లెక్సీల్లో ముద్రించనున్నారు. రుణమాఫీ పొందిన కొందరు మఖ్యంగా ప్రతిపక్ష పార్టీలకు తమకు కూడా మాఫీ కాలేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. లబ్దిదారుడి పేరుతో పాటు పూర్తివివరాలను ఫ్లెక్సీలో ప్రింట్ చేయడం ద్వారా ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సర్కారు భావిస్తోంది. రైతు భరోసా స్కీమ్ ను ఈ ఏడాది జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎకరానికి 6 వేల చొప్పున ఏడాదికి రూ.12 వేలు సాయంగా రైతులకు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు మూడు ఎకరాల్లోపు ఉన్నవారికి రైతు బంధు సాయం అందింది. ఈ నెలాఖారులోగా మిగతా రైతులందరికీ రైతు భరోసా సాయం ఇచ్చాక వారి పేర్లతోనూ ఫ్లెక్సీలు రూపొందించి ప్రదర్శించనున్నారు.

## ఫ్లెక్సీల్లో రైతుల పేర్లు, రుణమాఫీ వివరాలు..

గ్రామాల్లో ఏర్పాటు చేయబోయే ఫ్లెక్సీల్లో రుణమాఫీ అయిన రైతు పేరు, బ్యాంకు పేరు, రుణమాఫీ అయిన మొత్తం వివరాలను పొందుపరచనున్నారు. గ్రామాలన్నింటిలో వారం రోజుల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేలా అడిషనల్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రైతులందరికీ రైతు భరోసా చెల్లింపులు పూర్తయ్యాక ఆ లబ్ధిదారుల పేర్లతోనూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నట్లు వ్యవసాయధికారులు వెల్లడించారు.

# రక్తదానం చేద్దాం.. ఆపదలో ఉన్న వారిని రక్షించుకుందాం

- రక్తదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ టౌన్,మార్చి 22,ప్రజాజ్యోతి:** ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేసి రక్షించుకుందామని రక్తదానం మహోన్నత కార్యమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్ ,రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను శనివారం కరీంనగర్ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువత ను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశభక్తి, ప్రజల పట్ల గౌరవం ,పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు.కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో , ఆలోచనలతో ముందు కొనసాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, తల సేమియా చిన్నారులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు రక్షించుకోవాల్సిన అవసరం ఉందని , అందుకే రక్తదానంతో వారికి ప్రాణ బిక్షపెట్టండన్నారు.దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెల్లి , మన కుటుంబాలు రక్షించుకొని, ఇతర కుటుంబా లకు కూడా చేయూత ఇవ్వాలని , ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు,మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రట రీ కొలగాని శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు గొల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. మామిడి రైతులకు అపార నష్టం

**జగిత్యాల, మార్చి 22, (ప్రజాజ్యోతి ):** మామిడి పంట ఈ సంవత్సరమైనా అధిక దిగుబడి వస్తుందని అసలు పెట్టుకోగా వాతావరణ పరిస్థితుల కారణంగా శుక్రవారం రోజున కురిసిన రాళ్ల వర్షానికి నేల రాలిన మామిడి పంట, జగిత్యాల జిల్లాలో 37 వేల ఎకరాలలో రైతులు మామిడి పంటను సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరము ఏమి జరిగిందో తెలియదు కానీ మొదటి నుంచి వాతావరణం అనుకూలించలేదు డిసెంబర్ మాసం చివరి నుండి మామిడి పూత వస్తుంది మొదట ఒక్కొక్క మామిడి చెట్టుకు లక్షలలో పూత వచ్చి కొంత రాలిపోయి రాలిపోకుండా మిగిలిన మామిడి పూత పిందెలు కాసి మామిడికాయగా తయారవుతుంది. వందలలో కాయ చేతికి వస్తుంది ఈ సంవత్సరము పూత వచ్చింది ఆగుతది మామిడి రైతుల ఆశలు శుక్రవారం కురిసిన అకాల వర్షానికి రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి, డిసెంబర్లో వచ్చిన పూత మాత్రమే ఆగి పిందేగా ఎదిగింది మొదటి దశలో రాణి వారి పూత సెకండు ఫేసులలో మళ్లీ పూత వచ్చింది అది 50% వరకే పిందెగా మారి ఆగింది కానీ వర్షం మూలంగా ఫస్ట్ ఫేస్ సెకండ్ ఫేస్ లలో పండిన పంట వర్షం మూలంగా నేల రాలిపోయింది.ఈ వర్షం మూలంగా జగిత్యాల జిల్లాలోని జగిత్యాల్ రూరల్ బుగ్గారం, మల్లాపూర్, కోరుట్ల, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల్లో నీ 549 మంది రైతుల 2156 ఎకరాలలో పంట నష్టం వాటిల్లింది.

- **రైతులు కన్నీరు మున్నీరు**

మామిడి రైతులను అకాలవర్షం ముంచేసింది. ఏడాది కష్టం నేలపాలవుతోంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏటా ఏదో ఒక కారణంతో మామాడి రైతులు నష్టాలు పాలవుతున్నారు. అకాల వర్షం రైతులుకు అనుకోని నష్టాన్ని మిగిల్చింది. మరి కొద్ది రోజుల్లో పంట చేతికొస్తుందనుకున్న క్రమంలో మామిడి తోటలో కాయలు రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మార్చి 21వ తేదీ శుక్రవారం కురిసిన వర్షానికి జగిత్యాల మామిడి తోటలో కాయలు కింద రాలిపోయాయి. పలు గ్రామాల్లోని తోటల్లో 30శాతం నుంచి 50 శాతం వరకు మామిడి కాయలు నేలరాలాయి.అంతంత మాత్రంగా కాసిన మామిడి.ఇప్పుడు వర్షంతో కాసిన కాయలు కూడా రాలిపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో 15, 20 రోజుల్లో కాయలు కోసి.మార్కెట్కు తరలించ్చొనుకుంటే అకాల గాలి దుమారం తమ ఆశలపై నీళ్లు చల్లిందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వాస్తవానికి మామిడి కాయల తడిచినా, మచ్చలు వచ్చినా మార్కెట్లో వాటిని కొనుగోలు చేయ డానికి వ్యాపారులు ఆసక్తి చూపరు.ఏటా రైతులు రూ. లక్షల్లో దున్నకం, నీటి తడులు అందించడం, సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. అయినా కానీ ఏటా ఏదో ఒక విపత్తుతో మామాడి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. దిగుబడి ఎక్కువ వస్తే దళారులు సిండికేట్ అయ్యి రైతుల నుంచి రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తు రైతులను నట్టేట ముంచేస్తున్నారు . ఈ సంవత్సరము సరైన పంట వస్తుంది అనుకొని, ధర వస్తుంది అనుకున్న సమయంలో దేవుడు అకాల వర్షం ద్వారా ద్వారా మా మామిడి రైతుల బతుకులు మా మామిడి రైతుల కాదే మా మామిడి రైతుల బ్రతుకులు బ్రతుకులు అడి యాసలు అయ్యాయి సంవత్సరం పాటు ఎండ వాన చలి అరేయ్ పగలు అని చూడకుండా మామిడి చెట్లను సంరక్షించుకుంటూ వస్తే అకాల వర్షం కురిసి ద్రోని కారణంగా అకాల వర్షం కురిసి పంట నష్టం వాటిల్లింది. జిల్లాలోని రైతులు ఇప్పటికే జిల్లాలోని మామిడి పూత ఆగడం లేదు అని నాలుగుసార్లు మందులు పిచికారీ చేసినా కానీ ఫలితం లేకుండా పోయింది అని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రతి సంవత్సరము ఒక ఎకరానికి పదివేల రూపాయల చొప్పున ఖర్చవుతున్నా కానీ ఫలితం శూన్యం అవుతుందని రైతులు కన్నీటి పర్వతం అయ్యారు. ఈ అకాల వర్షానికి ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## మామిడి రైతులను ఆదుకోవాలి



అకాల వర్షంతో చేతికి అంది వచ్చినా మామిడి పంట నేలరాలింది, నా మామిడి తోటలో 75% వరకు మామిడి పంట ఉండగా, శుక్రవారం కురిసిన రాళ్ల వర్షంతో మామిడి కాత రాలి పోయి దీనికి పనికి రాకుండా పోయింది. పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేవని ఆవేదన చెందుతున్నాము, ప్రభుత్వము మామిడి పంట రైతులను ఆదుకోవాలని ఆదుకోవాలని కోరుకుంటున్నాము.

**– తోపారపు రాజేశం, జగిత్యాల**

## వ్యవసాయంకంటే భూములు అమ్ముకొవడం మంచిది




ప్రకృతి వైపరీత్యాలు, దళారుల మోసాలు వలన ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం కంటే భూములు అమ్ముకోవడం బెటర్లా ఉంది పరిస్థితి వ్యవసాయం చేస్తే పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు రైతులకు దానికి తోడు దళారులు ముంచుడే పకృతి ముంచుడే ఇక ఎట్లా రైతు బాగుపడేది.

**– రమేష్ రెడ్డి, శ్రీ రాములపల్లి**

## ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు బాగా లేవు యావరేజ్ పంట దిగుబడి రావచ్చు

**– జి శ్యాం ప్రసాద్, జగిత్యాల జిల్లా హార్టికల్చర్ అధికారి**



ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు సరిగా లేని కారణంగా రాత్రులు ఉష్ణోగ్రత తగ్గి పగటివేలలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పూత కాత నిలవడం లేదు అని అన్నారు, లక్షల్లో పూత వస్తుంది, వేలల్లో కాయ కాస్తుంది వందలలో మామిడికాయతో నిలుస్తుంది అన్నారు. 12 సంవత్సరాల చెట్టుకు 200 నుండి 250 కాయలు నిలుస్తాయని అన్నారు.

## సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్రం పూజలు





**జగిత్యాల అర్బన్, మార్చి22,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలోని మాల్యాల మండలం నూకపెల్లి హోసింగ్ అర్బన్ కాలనీలో కోలువై ఉన్న చదువుల తల్లి ధ్యాన గ్యాన విద్య సరస్వతి దేవి ఆలయంలో ప్రతినెలా జరిగే మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు ఈ పూజల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలోని అర్చకులు కేతరాజు లక్ష్మి నరసింహా శర్మ ఆధ్వర్యంలో భక్తులచే విశేషంగా హోమం నిర్వహించారు విశేష కార్యక్రమల అనంతరం విచేసినటువవంటి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు ఈ మూల నక్షత్రం సందర్భంగా విచ్చేసినటువవంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకుల తో పాటు ఆలయ కమిటీ , భక్తులు పాల్గొన్నారు

## క్రీడ విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించండి



**మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 22, ప్రజాజ్యోతి:** మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ లో పిటి లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించగలరని మండల విద్యాధికారి చంద్రశేఖర్ కు వినతి పత్రం అందించిన కమిటీ మెంబర్స్. రాష్ట్ర ప్రభుత్వం నుండి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ 2025 సంవత్సరం కో ఎడ్యుకేషన్ జనరల్ నోటిఫికేషన్ తొందర్లో వెలువబడనున్న నేపథ్యంలో పట్టణంలో, మండలంలో ఇప్పుడు మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు నాలుగో తరగతి లోకి 60 అమ్మాయిలను 60 అబ్బాయిలను హైదరాబాద్ హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్, అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్, లోకి సెలెక్ట్ చేస్తారు. తెలంగాణలోనీ అన్ని జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు మొదట మండల స్థాయి పోటీలు రెండవ జిల్లా స్థాయి పోటీలు మూడోవ రాష్ట్రస్థాయి పోటీలలో సెలెక్ట్ అయినా విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే ఈ స్పోర్ట్స్ స్కూల్లో సీట్ రావడం జరుగుతుంది. స్పోర్ట్స్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎంతో చక్కటి భవిష్యత్తు ఉన్న ఇలాంటి స్కూల్లో మన కోరుట్ల నియోజకవర్గం, మెట్ పల్లి పట్టణం, మండలంలో, ఇప్పటివరకు 30 సంవత్సరాల లో నాలుగు సీట్లు మాత్రమే రావడం జరిగింది ఒకటి ఏలగందుల హరిణి మెట్ పల్లి 2022 బ్యాచ్ హకీంపేట్ హైదరాబాద్, రెండవది గోరుమంతుల శ్రీకేష్, మెట్ పల్లి రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ 2023 బ్యాచ్, మూడవది పోలాస అలకనంద ధర్మారం కోరుట్ల మండలం రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ 2023 బ్యాచ్, నాలుగు అల్లూరి సంస్కృతి వేంపేట్ అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ వీరికి మాత్రమే సీట్లు రావడం జరిగింది. మన మెట్ పల్లి పట్టణము మండలంలో ఎంతోమంది క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఈ స్పోర్ట్స్ స్కూల్ పై సరియైన అవగాహన లేక ఈ స్కూల్లో సీట్లు రావడం లేదు ప్రభుత్వ ప్రైవేటు పిటిల ద్వారా 9 రకాల క్రీడల్లో మన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తే తప్పకుండా మెట్ పల్లి లో మూడు లేదా నాలుగు సీట్లు రావడం జరుగుతుందని. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, గురుకుల రాష్ట్ర పేరెంట్ కమిటీ మెంబర్ స్పోర్ట్స్ స్కూల్ పేరెంట్, పోలస రమేష్ స్పోర్ట్స్ స్కూల్ పేరెంట్, తారీ స్వామి, ఎలుగు సదానందం, మార్గం సురేష్, కుర్మ దేవయ్య పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించిన జువ్వాడి



**మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 22, ప్రజా జ్యోతి :** మండలం లోని బండలింగపూర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ మొదలగు వారి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు కల్పించారని అన్నారు. ఈ నిర్ణయంతో అనేకమంది బీసీలకు న్యాయం జరుగుతుందని, రాజకీయ అభివృద్ధికి సోపానమని జువ్వాడి నర్సింగరావు అన్నారు. బండలింగాపూర్ గ్రామానికి సుమారు ఒక కోటి రూపా యల వరకు నిధులు ఇప్పటికే మంజూరు చేశామని బండా లింగాపూర్ ప్రజలకు తెలియజేస్తున్నామని జువ్వాడి అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్ పల్లి మండల ఉపాధ్యక్షులు ఇల్లేందుల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి రాజేందర్, రెండ్ల రాజు, సొన్నాయిల శేఖర్, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు పై కిసాన్ మేళా






- ముఖ్యఅతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా
- అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు

**జమ్మికుంట, మార్చి22 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం లో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు పై కిసాన్ మేళా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ మానవ మనుగడకు, భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగమే వెన్నెముక అని అటువంటి గొప్ప రంగంలో భాగమైన రైతులను ప్రోత్సహించడానికి, వారికి లాభదాయకంగా వుండేలా ప్రభుత్వాలు వివిధ రకాల పథకాల పై దృష్టి పెడుతున్నాయని తెలిపారు. దీనిలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్ లో భారత దేశ పత్తికి డిమాండ్ ఎక్కువగా వుంది..పత్తి పంటలో అధిక దిగుబడి వచ్చేలా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ధృషి పెట్టాయి. కేంద్ర పత్తి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో పత్తి పంట సాగు లో అధిక సాంద్రత విధానం ఒకటి. ఈ విధానం లో మొక్కల మధ్య దూరం తక్కువ చేసి నాటడం వల్ల ఎక్కువ మొక్కలు వుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చేలా వుంటుంది. రైతులు ఇటువంటి విధానాల పై అవగాహన పొంది ప్రతి ఒక్కరూ వాటిని పాటించేలా వుండాలని కోరారు.. అనంతరం డాక్టర్ షేక్ ఎన్ మీరా వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ (అటారి) జోన్ 10 హైదరాబాదు డైరెక్టర్ మాట్లాడుతూ రాబోయే కాలం లో రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలు అందుబాటులోకి తెస్తుందని తెలిపారు.. ఈ పథకాలలో భాగంగా నమో డ్రోన్ దీధీ ద్వారా మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్లను అందించి శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళా రైతులకు ఉపాధి హామీ కల్పించడం తో పాటు వ్యవసాయం లో యాంత్రికరణ జరిగేలా చర్యలు చేపడుతోంది. గో మాత ప్రకృతి ఆధారిత వ్యవసాయం వైపు రైతులను చైతన్య పరుస్తూ ప్రకృతి వ్యవసాయ పథకం, అలాగే నూనె గింజలు అపరాల సాగు కి సంబంధించి పథకం ఇలా వివిధ రకాల పథకాలతో రైతులను వ్యవసాయ రంగం లో చైతన్య పరిచేలా కృషి చేస్తున్నారని తెలిపారు. శ్రీమతి డా శ్రీలత ఏ డి ఆర్ జగిత్యాల మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ మార్పులను బట్టి రైతులు వ్యవసాయ విధానాలలో మార్పులు చేయాలని తెలిపారు. అలాగే ఇటువంటి కొత్త విధానాలను రైతులు 2–3 సం"రాలు ఆచరించి వాటిలో వున్న లోటు పాట్లను శాస్త్రవేత్త లకు తెలియచేయడం వల్ల వాటికి పరిష్కారాలు చూపే అవకాశం వుంటుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో కూలీల కొరత వుండడం వల్ల అలాగే ఈ అధిక సాంద్రత విధానం లో మొక్కల మధ్య మరియు వరుసల మధ్య దూరం ను సూచించిన విధంగా నాటడానికి న్యూమాటిక్ ప్లాంటర్ ను ఉపయోగించవచ్చని కోరారు. ఈ పరికరానికి అయ్యే ఖర్చు దృష్ట్యా రైతు ఒక్కరూ కాకుండా రైతు సంఘాలు సంఘటితమై ఈ పరికరాన్ని తీసుకొని అందరికీ అందుబాటులో వుండేలా చూసుకోవాలి అని తెలిపారు. తద్వారా ఒక్కరి పైన భారం కాకుండా సులభంగా రైతులందరికీ అందుబాటులో వుంటుందని సూచించారు.దీనితో పాటు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి యొక్క ప్రాముఖ్యత గురించి మరియు పంటలలో నీటి యాజమాన్య విధానాల పై గురించి తెలిపారు. ఒక ఎకరా వరికి కావలసిన నీటితో ఒక హెక్టారు ఆరుతడి పంటలు పండించవచ్చని కావున రైతులు వానాకాలం మరియు వేసవి కాలాలలో పంట మార్పిడి ని అనగా వరి మరియు ఇతర ఆరుతడి పంటలను పండించేలా కోరా రు. అదే విధంగా ప్రస్తుత కాలంలో ప్రకృతి వ్యవసాయం దాని యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుపుతూ భవిష్యత్తూ లో రైతులు అందరూ ఈ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కూడా తెలిపారు... శ్రీమతి భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పత్తిలో అధిక సాంద్రత విధానం వల్ల తక్కువ ఖర్చు తో తక్కువ కాలం లో ఎక్కువ దిగుబడి పొందవచ్చని తెలిపారు... డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు సినీయర్ సైంటిస్ట్, కెవికె హెడ్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ఆధ్వర్యంలో పురుగు మందులు, రసాయనాలు లేకుండా సహజసిద్ధమైన కషాయాలతో ప్రకృతి వ్యవసాయం రైతులను చైతన్య పరిచే విధంగా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టును ప్రారంభించామని, అలాగే నేల ను దుక్కి ధున్నకుండా పంటలు సాగు చేసే సగుణ పునరుత్పాదక పద్ధతి, ఉషాగ్రి విధానం ద్వారా సోలార్ ప్యానెల్ తో సౌర తరంగాల ద్వారా నేలలో పోషకాలను పెంచి పంటలను పండించడం, అంతే కాకుండా పంట అవశేషాలను కాల్చి పర్యావరణ కాలుష్యము కలుగకుండా అవశేషాలను పద్ధతి గా కాల్చి బయో చార్ రూపం గా మార్చి పంట సాగు లో ఉపయోగించడం వల్ల నేల లో సేంద్రీయ కర్బనం ను పెంచి నేల ఉత్పాదకతను పెంచవచ్చు అని ఇటువంటి 4 గొప్ప విధానాలను రైతులను అందుబాటు కి తీసుకురావడానికి కేవికే కృషి చేస్తున్నదని తెలిపారు.. ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, కేవికే శాస్త్రవేత్తలు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్. చెల్లింపులు వేగవంతం చేయండి

- కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట,మార్చి22( ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వార్డు ఆఫీసర్లు ఎల్.ఆర్.ఎస్. వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివా రం మున్సిపల్ పరిధిలోని వార్డు ఆఫీసర్ లకు, సూపర్ వైజర్ లకు ప్రత్యేక సమా వేశం నిర్వహించారు.కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ వార్డుల వారీగా ఎల్.ఆర్.ఎస్. చెల్లించని వారి వివరాలు అందించామని, ఇప్పటికే పలువు రు లబ్ధిదారులకు సమాచారం అందించినట్లు,బాల్క్ మెసేజ్ ల ద్వారా లబ్ధిదారు లకు సమాచారం ఇచ్చినము అని తెలిపారు. మార్చి చివరికల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్. పనులు కట్టేవారికి సువర్ణ అవకాశం అందించిందని, ఎల్.ఆర్.ఎస్. చెల్లించని వారు ఇప్పుడు 25%శాతం మినహింపుతో చెల్లించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అయాజ్ సూచించారు. ఎల్.ఆర్.ఎస్. ఫీజు చెల్లించిన వారికి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్, టిపిఎస్ ప్రాదీప్, టి పి బి ఓ దీపికా,జే ఏ ఓ రాజశేఖర్, ఆర్ ఐ భాస్కర్, వాణి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఫిట్టర్లు, వాటర్ సప్లై సిబ్బందికి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దంపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి వారోత్సవాలు



**జమ్మికుంట, మార్చి22 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామంలో శనివారం పోచమ్మ తల్లి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.. ఈ వారోత్సవాలలో భాగంగా గ్రామ ప్రజలు పోచమ్మ తల్లికి సారతో పూజారులు ఘనంగా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట మాజీ ఎంపీపీ దొడ్డే మమత – ప్రసాద్,మాజీ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ రామరాజు, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలందరూ పాల్గొని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ తల్లిని వేడుకున్నారు.

## సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం



**రామగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ ఎస్సీ బిల్లులను ప్రవేశ పెట్టిన సందర్భంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు కూడా చిత్రపటానికి శనివారం ఆర్జీ–3 ఐఎన్టీయూసీ ఓసిపి టు ఫిట్ సెక్రెటరీ రామిల్ల మనోహర్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు ,ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ, ఓసిపి టు మేనేజర్ రామారావు, అడిషనల్ మేనేజర్ సంపత్, మహేష్, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కులగలన నిర్వహించడమే గాక అసెంబ్లీలో బీసీ ఎస్సీ బిల్లులను ప్రవేశపెట్టారన్నారు. బీసీలకు 48 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, , అధికారుల సంఘం ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ చారి, జిఎం కమిటీ మెంబర్ సందెల కుమార్, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్స్, బత్తుల రమేష్, బుద్దె సదానందం, మండల రమేష్, వెంకన్న యాదవ్, సతీష్, బండ సమ్మయ్య, ఐఎన్టీయూసీ కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**చొప్పదండి, మార్చి 22(ప్రజా జ్యోతి ):** మండలంలో శుక్రవారం అకాల వర్షంతో నేలకొరిగిన పంటలను మండల వ్యవసాయ అధికారులు శుక్రవారం పరిశీలించారు. చొప్పదండి,రుక్మాపూర్, కాట్న పెల్లి గ్రామాల్లో రైతులకు నష్టం వాటిల్లిన వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఉద్యోగులను అభినందించిన కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట, మార్చి 22, ( ప్రజాజ్యోతి ):** మహిళా సంఘంలోని సభ్యులకు ఋణాలు మంజూరు చేయించి, చెల్లింపుల్లో ముందున్న జమ్మికుంట మెప్మా ఉద్యోగులను శనివారం కమిషనర్ మహమ్మద్ అయాజ్ అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచేందుకు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసిందన్నారు. మహిళలు ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించడానికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. పట్టణంలో తడి, పొడి చెత్త సేకరణలో ఇంటి ముందుకువచ్చే వాహనాలకు చెత్తను వేరు చేసి అందంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి టిఎంసి మానస, సీ.ఎల్.అర్పిలు మంజుల, జ్యోతి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక,కోశాధికారి గీతలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి



**జగిత్యాల బ్యూరో, మార్చి22 ప్రజాజ్యోతి న్యూస్:** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలో శుక్రవారం రోజున కురిసిన అకాల వర్షానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు నష్టపోయారు. ముఖ్యంగా మొక్క జొన్న, నువ్వు, వరి, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు, ఈ సంవత్సరం రైతుకు దిగుబడి లేక పెట్టుబడి రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. దానికి తోడు ఈ అకాల వర్షం రైతును తీవ్ర నష్టానికి గురి చేసింది. శనివారం రోజున మండల వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని గొల్లపల్లి మండల వ్యవసాయ అధికారిని కరుణ కు వినతి పత్రం అందచేశారు

# తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగండ్ల వర్షం

- ధర్మపురి, రాజారం, తిమ్మాపూర్ తోపాటు పలు గ్రామాల్లో రాలిన మామిడి తోటలో పూత, కాయలు



**ధర్మపురి /రాజేష్ బొంగురాల (మార్చి 22) ప్రజాజ్యోతి:** గత కొన్ని రోజులుగా ఎండ వేడిమికి తెలంగాణ ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం 10దాటితే భానుడి భగభగలకు భయపడి బయటకు రాలేకపోతున్నారు.ఇక అత్యవసర పనులపై వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకుని బయట అడుగుపెడుతున్నారు.ఉక్కపోతతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం కాస్త చల్లబడ్డారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లోశుక్రవారం సాయంత్రం నుంచి వర్షం కురువగా,ముఖ్యంగా నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది.వడగండ్ల వానకు నిజామాబాద్‌లోని ధర్పల్లి మండలంలో వరి ధాన్యం తడవగా,ఉమ్మడి కరీంనగర్ జగిత్యాల జిల్లాలోని ధర్మపురి, రాజారం, తిమ్మాపూర్‌తోపాటు పలు గ్రామాల్లో పలుచోట్ల మామిడి తోటలో పూత,కాయలు రాలిపోయాయి. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట్ లో భారీగా వడగండ్ల వాన కురిసింది. అయితే మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో విలవిలలాడని జనం ఒక్కసారిగా వర్షం కురవడంతో సంబురపడుతున్నారు.అయితే రైతులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కోతకు వచ్చే సమయంలో వర్షాలు కురుస్తున్నాయని బాధపడుతున్నారు. ఈసారి కూడా పంట నష్టం తప్పదా భగవంతుడా అంటూ బిక్కుబిక్కుమంటున్నారు.

# అందరూ తమ పరిసర ప్రాంతాల్లో,దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలి - సి ఐ రాం నరసింహ రెడ్డి






**ధర్మపురి (మార్చి 22)ప్రజా జ్యోతి :** ధర్మపురి మండలం నేరెళ్ళ గ్రామంలోని సాంబ శివుడి ఆలయంలో సీసీ కెమెరాలను ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహ రెడ్డి ఆవిష్కరించారు.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచనల మేరకు ప్రతి గ్రామంలో, గ్రామంలో ఉన్న ప్రార్థన మందిరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని సూచించడంతో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ సూచనల మేరకు శనివారం రోజు నేరెళ్ల గ్రామంలోని సాంబశివుడి ఆలయంలో అయిదు (5) సీసీ కెమెరాలను ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ రాం నరసింహారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ ధర్మపురి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతపరంగా గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి,దేవాలయాలలో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నేరాలను అరికట్టే చర్యల్లో భాగంగా అందరూ తమ పరిసర ప్రాంతాల్లో,దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ ఎ రాం నరసింహ రెడ్డి ,ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సీసీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ఆలయ కమిటీ చైర్మన్ జాజాల రవీందర్, కమిటీ సభ్యులకు సిఐ అభినందనలు తెలిపారు.

# రమనీయం కమనీయం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఏకాంత ఉత్సవాలు



**ధర్మపురి రూరల్ (మార్చి22) ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లాలోని నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటైన ధర్మపురి పుణ్యక్షేత్రం బ్రహ్మోత్సవాలలో స్వామి వారికి ప్రీతిపాత్రమైన శనివారం రోజున శ్రీ ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఏకాంతోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. స్వామివారి సేవా ని భాజా భజంత్రీలతో వేద పండితులు, అర్చ కుల మంత్రోచ్చరణలతో, భక్తి సంగీత నృత్యాలతో ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తూ అర్చకులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు అయిన ఏకాంతోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు వేలాది భక్తులు నరసింహ నామస్మరణల మధ్య స్వామివారికి ఏకాంతోత్సవం నిర్వహించారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు







**కోరుట్ల మార్చి 22 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణ ఐబి గెస్ట్ హౌజ్ ఎదురుగా గల ఈద్గా మసీదులో శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం ఉర్ రహమాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఇట్టి ఇఫ్తార్ విందులో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉండాలని కలసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ,అన్నం అనిల్ ,పుప్పాల ప్రభాకర్ ,ఆడెపు మధు, ఎలిశెట్టి భూమారెడ్డి ,ఏఆర్ అక్బర్, ఎంబేరి సత్యనారాయణ, చిలువేరి విజయ్, మాజీ కౌన్సిలర్ ఖయ్యుమ్, భూమయ్య, పసుల కృష్ణప్రసాద్ , చిట్యాల లక్ష్మీనారాయణ, వాసం అజయ్, జెట్టి లక్ష్మణ్ ,అమ్ముల రాహుల్, నిఖిల్, విష్ణు, కాశిరెడ్డి, మిట్టపెల్లి భూమేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చేతికి వచ్చిన పంట నీటిలో తడిసి మద్దయింది

- --నోటికాడికొచ్చిన బుక్కెడు బువ్వ భూమి పాలు
- --తన పొలాన్ని చూసిన రైతుకు నీటిపాలైన తిండి, కడుపు కోత ను మిగిల్చింది
- ప్రజా జ్యోతి ప్రతినిధి తో తన గోడు వివరిస్తూ బోరున ఏడ్చినా రైతన్నలు



**ధర్మపురి (మార్చి 22)ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన రాళ్ల వర్షం, ఈదురు గాలుల దుమారం కారణంగా చేతికొచ్చిన పంట భూమి పాలై కిందపడి వడ్లు రాలడం జరిగింది. ఇంకొక 20 రోజులు అయితే పంట కోసేయడానికి చేతికి వచ్చిన పంట నీటిలో తడిసి ముద్దై నోటికాడికొచ్చిన బుక్కెడు బువ్వ భూమి పాలు కాగా తన పొలాన్ని చూసిన రైతు నీటిపాలైన తిండి, కడుపు కోత ను మిగిల్చింది అంటూ బోరున ఏడవడం జరుగుతుంది. కావున ప్రభుత్వ అధికారులు రాజకీయ పెద్దలు రైతులను ఆదుకోవాల్సిందిగా కోరడం జరుగుతుంది.పోతురాల చంద్రమౌళి, పాయల శ్రీనివాస్, ముక్కెర ప్రశాంత్,బిలకురి శేఖర్ తదితర రైతులు ప్రజా జ్యోతి ప్రతినిధి తో కనీటి పర్యంతం అయినారు.

# ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ వార్షికోత్సవ వేడుకలు





**కరీంనగర్ బ్యూరో, మార్చి 22, (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు అన్ని రంగాలలో తగిన ప్రోత్సాహాన్ని అందించడంతోపాటు ప్రోత్సాహానికి కావలసినటువంటి వనరులను కల్పించి సమాజంలో ముందంజలో నిలబడేదందుకు ప్రయత్నించి సఫలీకృతులు కావాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో " జాలీ " పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ టైని టైస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూల మాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అత్యుత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాలను స్థాపించి అనతి కాలంలోనే తల్లిదండ్రుల అభిమానాన్ని చురగొని అత్యుత్తమ విద్యను అందిస్తూ సమాజంలో మార్గదర్శకంగా నిలుస్తున్నామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.జాతీయ స్థాయిలో అవలంబిస్తున్నటువంటి విద్యా విధానాలను చాలా సృజనాత్మకంగా, వినుత్నంగా విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన అందిస్తూ సమాజంలో రాణిస్తున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసినటువంటి కరీంనగర్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ గౌరవనీయులు పామెల సత్పతి, ఐఏఎస్ పాఠశాల విద్యా విధానాన్ని ప్రశంసిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలు విద్యార్థులచే సాధింపచేయాలని ఆ కాంక్షించారు. కార ్యక్రమ ంలో భాగంగా నిర్వహించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి, వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో మెలగాలి

- పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ



**సుల్తానాబాద్ మార్చి 22 (ప్రజా జ్యోతి):** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సమాజంలో మంచి నడవడికలతో ఉండాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. శనివారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, పొత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, పోలీస్ స్టేషన్ లలో రౌడీ షీటర్లుగా నమోదైన 41 మందికి సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఏసిపి మాట్లాడుతూ క్షణిక ఆవేశంలో వివిధ సందర్భాలలో అనేక కేసులలో చిక్కుకొని సమాజంలో నివసించే వారితో గొడవలకు దిగి రౌడీ షీటర్ గా నమోదైన వారు రానున్న రోజుల్లో ప్రజలందరితో సక్రమంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో గొడవలకు, బెదిరింపులకు, అల్లర్లకు, తావు ఇవ్వద్దని ఒక్కసారి రౌడీ షీటర్ గా నమోదైన వారు పదేపదే కేసులకు పాల్పడితే వారి జీవితం అంధకారం అవుతుందని అది తెలుసుకొని వ్యవహరించాలని ఎట్టి పరిస్థితిలో అల్లర్లకు తావు ఇవ్వవద్దని సమాజంలో సత్ప్రవర్తనతో ఉంటే నమోదైన రౌడీషీటర్ ను సైతం తొలగించే అవకాశాలు ఉంటాయని రౌడీషీటర్ గా నమోదైన వారు తమ కుటుంబాన్ని విచ్చినం చేసుకోకుండా సమాజంలో ప్రజలందరితో కలిసి సుఖసంతోషాలతో జీవించే విధంగా వ్యవహరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, వెంకటేష్, రమేష్ గౌడ్, సిహెచ్ సన్నత్ కుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ స్త్రీ వైద్య నిపుణులకు సమీక్ష సమావేశం

- జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ అన్నా ప్రసన్న కుమారి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 22:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శనివారం జిల్లాలో మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్-1971 ప్రకారం అనుమతి పొందిన( అక్రిడేషన్ ) ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క స్త్రీ వైద్య నిపుణులకు సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ జిల్లాలో 12 ఆసుపత్రులకు మాత్రమే అనుమతి ఉన్నదనీ. అందులో ఒకటి ఈ మధ్యనే సీజ్ చేశారనీ. ఈ చట్ట ప్రకారం కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి ఇచ్చారన్నారు. గర్భవతి ప్రాణంకు ప్రమాదం అయినప్పుడు, గర్భవతికి మానసిక , శారీరక ఆరోగ్యం కు హాని ఉన్నప్పుడు, అంగవైకల్యం గల బిడ్డ పుట్టే అవకాశం ఉన్నప్పుడు, బలత్కారానికి గురి అయి, గర్భం దాల్చినచో, కుటుంబ నియంత్రణ పద్ధతులు ఫెయిల్ అయినప్పుడు మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి కలదన్నారు. ఈ ఆసుపత్రులు తగిన రికార్డ్స్, రిపోర్ట్స్ నిర్వహణ చేయాలనీ. గర్భస్రావం పొందిన మహిళ యొక్క వివరాలను బహిర్గతం చేయరాదనీ. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ( అమెండ్మెంట్ ) 2021 ప్రకారం గర్భస్రావాలు చేయుటకు గర్భకాలంను 20 వారాల నుండి 24 వారాల వరకు పెంచారు కానీ ఇద్దరు స్త్రీ వైద్య నిపుణుల అనుమతి (కాన్సెంట్ ) ఉండాలని అన్నారు. ఈ చట్టం ప్రకారం వివాహం అయిన వారికి, కాని వారికి కూడా గర్భస్రావం చేయవచ్చు కాని మేజర్ అయి వుండాలన్నారు. మహిళ మైనర్ లేదా మానసిక స్థితి సరిగా లేనపుడు గార్డియన్ ల యొక్క అనుమతి తీసుకోవాలనీ తెలిపారు. పై కారణాలు కాకుండా గర్భస్థ శిశువు లింగ ఎంపిక చేసిన లేదా వారికి గర్భ స్రావం చేసిన యెడల చట్ట ప్రకారం శిక్షా అర్హులు అవుతారని హెచ్చరించారు. ప్రతి నెల సంబంధిత రిపోర్టులు కార్యాలయంకు పంపించాలని తెలిపారు.

# సాహితి జయంతిని సందర్భంగా గార్డియన్ స్కూల్ లో అన్నదాన కార్యక్రమం

- సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్





**జమ్మికుంట, మార్చి22( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గార్డియన్ స్కూల్ లో శనివారం సాహితి జయంతిని పురస్కరించుకొని ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆధ్వర్యంలో పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి గ్రామీణ పరిసర ప్రాంత పిల్లలకు తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో ప్రైవేటు విద్యను అందిస్తున్నామని, పాఠశాలలోని పిల్లలందరికీ ఉచిత నోట్ బుక్స్, స్లెట్స్ , పెన్నులు, ఇస్తున్నామని, పేద మధ్యతరగతి పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వచ్చే విద్యా సంవత్సరం నుండి నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు అడ్మిషన్స్ పొందగలరని తెలిపారు.. ముఖ్యఅతిథి టిపిటిఎల్ఎ ప్రెసిడెంట్ రహమాన్ మాట్లాడుతూ సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్స్ స్కూల్లో పేద మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వారికి ఉచిత పుస్తకాలు పెన్నులు అందించడం గొప్ప విషయం అని, విద్యార్థుల ఫీజు బయటి పాఠశాలల ఫిజులలో 50% తగ్గించి తక్కువ ఫిజులకే మెరుగైన విద్యను అందించడం అనేది ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగిన ఖర్చులకు ఇది గొప్ప విషయం అని సాహితీ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందిస్తూ భవిష్యత్ లో పేద విద్యార్థులకు విద్యను అందించడంలో మరింత సహాయం చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్, సాహితీ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొండం శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు...

# మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి రిమాండ్

**ముస్తాబాద్ మార్చి 22(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఒక మహిళ పట్ల తేదీ 17-3-2025 రోజున అసభ్యకరంగా ప్రవర్తించిన ఆమె బంధువైన కుమ్మరి సత్యనారాయణ తండ్రి రాజయ్య దోమకొండ గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వేధింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని వికసిత భారత్ యూత్ పార్లమెంట్ స్టేట్ లెవెల్ కి ఎన్నిక



**కరీంనగర్ బ్యూరో, మార్చి 22, (ప్రజాజ్యోతి):** స్థానిక ఆల్ఫోర్స్ మహిళ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని కుమారి. కనక్ ముందడ వికసిత భారత్ యూత్ పార్లమెంట్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్స్ కొరకు ఎన్నిక అయ్యారని కళాశాల కరస్పాండెంట్ శ్రీ వీ రవీందర్ రెడ్డి తెలిపారు.స్థానిక ఎస్ ఆర్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వికసిత భారత్ యూత్ పార్లమెంటు సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సంబంధిత కార్యక్రమం కోసం 350 మంది అభ్యర్థన చేసుకున్నారని దానిలో 150 మంది విద్యార్థులను ఎంపిక చేయగా గత రెండు రోజులుగా ఎస్ఆర్ఆర్ కాలేజీలో నిర్వహించిన పాటవ పరీక్షలలో కేవలం పది మంది విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేశారు. వారిలో కుమారి కనక్ ముందడ ఎంపిక అవడం తమ కళాశాలకు గర్వకారణమని ఆ విద్యార్థినికి పుష్పగుచ్చంతో శుభాభినందనలు తెలియజేశారు.హైదరాబాదులో మార్చి 26న జరగబోయే రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటుకు వెళుతున్న సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందము హర్షాతిరేకం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి రవీందర్ రెడ్డితో పాటు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్స్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.